క్లుప్తంగా

సేంద్రియ ఎరువుల వాడకం మేలు



మైలవరం: సేంద్రియ ఎరువుల వినియోగంతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి డీఎంఎఫ్ విజయకుమారి అన్నారు. మైలవరం మండలం వెదురుబీడెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో నేల ఆరోగ్యాన్ని పెంచవచ్చన్నారు. రసాయన పురుగు మందులు, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలన్నారు. మొక్కజొన్న, మామిడి పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి కె. సంధ్యారాణి, ఏఎంపీఈఓ ఎం. ఉష తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాల్టీకి ఐదు రిక్షాలు వితరణ



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): పారిశుద్ధ్యంలో భాగంగా చెత్తను సేకరించే రిక్షాలను పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దామెర్ల లక్ష్మీకాంతారావు వితరణ చేశారు. రూ.1.50 లక్షలు విలువ చేసే ఐదు రిక్షాలను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తనకు బుధవారం అందించారు. ఆయన మాట్లాడుతూ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇంటువంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దాత దామెర్ల లక్ష్మీకాంతారావును శాలువాతో సత్కరించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎల్బీఆర్‌సీఈ అధ్యాపకునికి పీహెచ్‌డీ ప్రదానం



మైలవరం: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకుడు ఎస్. గోవింద్ పీహెచ్‌డీ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు బుధవారం తెలిపారు. అధ్యాపకుడు గోవింద్ పుదుచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఆర్. లక్ష్మి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ లభించిందని చెప్పారు. ఈ సందర్భంగా గోవింద్‌ను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ డి. వీరయ్య, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

ట్రిపుల్ ఐటీలో ముగిసిన వర్క్‌షాప్

నూజివీడు: నూజివీడు ట్రిపుల్ ఐటీలోని శ్రీకాకుళం ఇంజినీరింగ్ క్యాంపస్‌లో సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు రెండు రోజులుగా నిర్వహించిన వర్క్‌షాపు బుధవారంతో ముగిసింది. 'స్మార్ట్ టూల్స్ అండ్ స్మార్టర్ డిజైన్స్' అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈజియోస్పేషియల్ టెక్నాలజీ, ఆధునిక సర్వేయింగ్ సాధనాలు, సివిల్ ఇంజినీరింగ్ డొమైన్‌లో ఉపయోగించే అధునాతన డిజైన్ సాఫ్ట్‌వేర్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నూజివీడు, శ్రీకాకుళం డైరెక్టర్లు ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్, ఆచార్య కేవీజీడీ బాలాజీ, సెంట్రల్ డీన్ దువ్వూరి శ్రావణి పాల్గొన్నారు.

నేడు ధర్నా

మైలవరం: ఆశ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని,కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశ వర్కర్స్‌గా మార్చాలని తదితర సమస్యలు పరిష్కారం కోరుతూ గురువారం నిర్వహించనున్న రాష్ట్ర ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ సుధాకర్ పిలుపునిచ్చారు. మైలవరం, రెడ్డిగూడెం గ్రామాలలో ఆశ వర్కర్స్‌తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సెలవులు, క్యాజువల్ లీవ్స్, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్, రికార్డ్స్, వయోపరిమితి 62 సంవత్సరాలు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇతర సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో గురువారం జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల వితరణ

తిరువూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇరువురు పూర్వ విద్యార్థులు బుధవారం వితరణ ఇచ్చారు. పాఠశాలలో సైకిల్ స్టాండు నిర్మాణం నిమిత్తం దారా పవన్‌కుమార్ రూ.5 వేలు, గుడిమెట్ల జగన్నాథరావు 25 సిమెంటు బస్తాలు వితరణగా ఇచ్చారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శంకరరావుకు వితరణను అందజేశారు.

మరమ్మతుల పేరుతో మూత

- సబ్ జైలు పునః ప్రారంభానికి మీనమేషాలు
- రిమాండ్ ఖైదీల తరలింపులో ఇబ్బందులు
- 15 ఏళ్ల కిందట మరమ్మతుల పేరుతో మూసివేత
- పలుమార్లు విజ్ఞప్తి చేసిన బార్ అసోసియేషన్ సభ్యులు



మూసివేసిన తిరువూరు సబ్‌జైలు

తిరువూరు: బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేసిన తిరువూరు సబ్ జైలును 15 సంవత్సరాల కిందట మరమ్మతు పనుల నిమిత్తం మూసివేసిన జైళ్ల శాఖ అధికారులు నేటికీ తిరిగి తెరవకపోవడంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తిరువూరు రెవెన్యూ డివిజన్‌లోని మైలవరం, తిరువూరు కోర్టుల పరిధిలో వేలాది క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండగా, పోలీసు, ఎక్సైజ్ కేసుల్లో నిందితులను రిమాండ్‌కు పంపేందుకు తిరువూరు సబ్ జైలు లేక ఏలూరు జిల్లా నూజివీడు పంపాల్సి వస్తోంది. 50 కిలోమీటర్ల దూరంలోని నూజివీడు సబ్ జైలు నుంచి ట్రయల్ నిమిత్తం రిమాండ్ ఖైదీలను తీసుకురావడానికి పోలీసు ఎస్కార్ట్ ప్రతి ఖైదీకి ఇద్దరు అవసరమవుతున్నారు.

మరమ్మతుల పేరిట మూత

తిరువూరులో 80 సంవత్సరాలుగా ఉన్న సబ్ జైలును మరమ్మతు పనుల నిమిత్తం 2012లో మూసివేసిన అధికారులు ఇంతవరకు ఆ పనులను చేపట్టలేదు. గతంలో ఈ సబ్ జైలులో 30 మందికి పైగా రిమాండ్ ఖైదీలుండేవారు. ప్రస్తుతం నూజివీడు సబ్ జైలులో ఖాళీ లేకపోతే ఏలూరు, రాజమండ్రి తరలించాల్సి వస్తోంది. గతంలో రూ.50 లక్షలు మరమ్మతు పనులకు మంజూరైనప్పటికీ సకాలంలో పనులు చేపట్టకపోవడంతో నిధులు వెనక్కు మళ్లాయి. ఇటీవల జైళ్ల శాఖ ఉన్నతాధికారులు ఈ సబ్ జైలును పునఃప్రారంభించేందుకు పరిశీలన చేసి వెళ్లినా ఇంతవరకు తగిన ఆదేశాలు జారీ చేయలేదు.

బార్ అసోసియేషన్ ప్రతిపాదనలు

తిరువూరులో సబ్ జైలు తిరిగి తెరవాలని బార్ అసోసియేషన్ సభ్యులు పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సబ్ జైలు పునః ప్రారంభించాల్సి ఉందని జైళ్ల శాఖ చెబుతోంది. ఈ సబ్ జైలు తిరిగి తెరిస్తే మైలవరం, తిరువూరు కోర్టుల పరిధిలో ట్రయల్ కేసుల విచారణ ఖైదీలను తరలించేందుకు ఇబ్బందులు తప్పుతాయని చెబుతున్నారు.

సబ్ జైలు ఎంతో అవసరం



దీర్ఘకాలంగా కొనసాగుతున్న తిరువూరు సబ్ జైలును అర్ధంతరంగా మూసివేసిన అధికారులు తిరిగి తెరవడంలో ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారు. సబ్ జైలుకు మరమ్మతులు జరిపించకపోగా 15 ఏళ్లుగా కక్షిదారులను ఇబ్బంది పెడుతున్నారు. పలుమార్లు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు.

– రేగళ్ల మోహనరెడ్డి, తిరువూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు

వెంటనే తెరవాలి



తిరువూరు సబ్ జైలుకు అవసరమైన మరమ్మతులు నిర్వహించి వెంటనే తిరిగి తెరవాలి. రిమాండ్ ఖైదీలను తరలించేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని జైళ్ల శాఖ తగు చర్యలు చేపట్టాలి.

– వాకదాని లక్ష్మీనారాయణ, తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

అపార్ట్‌మెంట్లకు సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి

ఏడీసీపీ రామకృష్ణ



అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లడుతున్న ఏడీసీపీ రామకృష్ణ

ఇబ్రహీంపట్నం: వేసవిలో దొంగల ముఠా హడావుడి ప్రారంభంకానున్న నేపథ్యంలో అపార్ట్‌మెంట్ వాసులు తప్పనిసరిగా సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏడీసీపీ జి.రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ముత్తవరపు కల్యాణ మండపంలో సురక్ష కార్యక్రమంలో భాగంగా అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులకు చోరీల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో దొంగలు అపార్ట్‌మెంట్లను టార్గెట్ చేస్తున్నారని చెప్పారు. అడ్డొస్తే హత్యలు చేయడానికి కూడా వెనకాడటం లేదన్నారు. చోరీల నియంత్రణలో సీసీ కెమేరాల ప్రాత్ర ప్రధానమైందని చెప్పారు. కొత్తగా సంచరించే వ్యక్తులను గుర్తించి పోలీస్ స్టేషన్, 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంతకు ముందు నిమ్రా కళాశాలలో హెల్మెట్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు, సీఐ చంద్రశేఖర్, ఎస్ఐలు విజయలక్ష్మి, లక్ష్మణరావు, ఫణీంద్ర, విద్యార్థులు, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

జి.కొండూరు: ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జి.కొండూరుకు చెందిన బండి లక్ష్మీ ప్రసన్న (28)కి హైదరాబాద్‌కు చెందిన బండి నర్సింహారావుకి పదేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లక్ష్మీ ప్రసన్న భర్త ఆరు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ క్రమంలో తన ఇద్దరు పిల్లలతో వచ్చి జి.కొండూరులో తల్లి, తమ్ముడుతో కలిసి ఉంటోంది. భర్త చనిపోయినప్పటి నుంచి మానసిక క్షోభకు గురవుతున్న లక్ష్మీప్రసన్న బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతురాలి తమ్ముడు లింగాల సాయికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలి

నూజివీడు: జనాభాలో 13 శాతం ఉన్న సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నూజివీడు ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ డిమాండ్ చేశారు. నూజివీడులోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సంఘ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో వయో వృద్ధుల సంక్షేమానికి కేటాయించే మొత్తం నామమాత్రంగా ఉంటోందన్నారు. విశ్రాంత ఉద్యోగులు ట్రెజరీలో తమ లైఫ్ సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలన్నారు. లేకుంటే మార్చి నెల పింఛన్ నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. సమావేశంలో రిటైర్డ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చిలకమర్తి విశ్వనాథంను సన్మానించారు. అధ్యక్షుడు బీఎం సింగ్, పలగాని పిచ్చియ్య, సంఘం నాయకులు పాల్గొన్నారు.

కంకర రోడ్డుతో ప్రజల ఇబ్బందులు



ఆగిరిపల్లి నుంచి తోటపల్లి వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులు

ఆగిరిపల్లి: రోడ్డు మరమ్మతు పనులు ఆలస్యం కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆగిరిపల్లిలోని గన్నవరం రోడ్డు నుంచి తోటపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు రూ.70 లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఇంతలో ఎలక్షన్ కోడ్ రావడంతో పనులు ప్రారంభం కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులు ఆగిరిపల్లి హైస్కూల్ రోడ్డు నుంచి తోటపల్లి వరకు పాత రోడ్డును తొలగించి కంకర పోసి వదిలేశారు. రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభమై 9 నెలలు గడిచినా ఇప్పటివరకు పూర్తి కాలేదు. దీంతో కంకర రోడ్డుపై దుమ్ము, ధూళి వస్తుండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లోకి దుమ్ము వచ్చి ఆహార పదార్థాలపై పడుతుండటంతో వాటిని తినలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ శాఖాధికారులు స్పందించి రోడ్డు పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

నూజివీడు: మహిళా చట్టాలు, బాల్య వివాహాల నిరోధక చట్టం తదితర వాటిపై బాలికలు విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గొల్లపల్లి హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, 18 ఏళ్లు నిండకుండా వివాహాలు చేసుకోవద్దన్నారు. హక్కులు, చట్టాలు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి ఉండాలని చెప్పారు. హైస్కూల్ హెచ్‌ఎం పొట్లూరి రాధికా రాణి, పీడీ పి. రవీంద్ర, అంగన్‌వాడీ వర్కర్లు రోజా, శాంతకుమారి, జయమణి, కుసుమకుమారి, వెంకట దుర్గ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

తిరువూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరువూరు పోలీసులు బుధవారం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. స్థానిక చైతన్య స్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి యశస్విని, ద్వితీయ బహుమతి శర్విత, తృతీయ బహుమతి సనలకు ఎస్ఐ సత్యనారాయణ అందజేశారు. ఏఎస్ఐ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

చాట్రాయి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చాట్రాయి జెడ్పీ హైస్కూల్లో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర, హక్కులు, ప్రాణరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎస్ఐ గజపతిరావు పాల్గొన్నారు.

దీక్షాపరులు దైవ ధ్యానంతో గడపాలి

రెవరెండ్ ఫాదర్ విజయకుమార్



తిరువూరు ఆర్‌సీఎం చర్చిలో శ్రమదినాల ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు



ఇబ్రహీంపట్నంలో దీక్షలు స్వీకరించిన వారితో ఫాదర్ అనిల్‌కుమార్



మైలవరం ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాదర్ రెవరెండ్ అనిల్ ఫ్రాన్సిస్

తిరువూరు: శ్రమ దినాల్లో దీక్షలు చేపట్టిన క్రైస్తవ విశ్వాసులు దైవ ధ్యానంతో గడపాలని తిరువూరు సహాయ మాత విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జంగం విజయకుమార్ అన్నారు. స్థానిక ఆర్‌సీఎం చర్చిలో భస్మ బుధవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 40 రోజుల పవిత్ర దినాల్లో క్రైస్తవ విశ్వాసులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఉపవాసాలు ఆచరించాలని సూచించారు. ప్రతి శుక్రవారం చర్చిలో జరిగే శిలువ మార్గం, ఆరాధన, దివ్యబలి పూజల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆత్మీయ జీవితాన్ని బలపరచుకోవాలన్నారు. తిరువూరు విచారణ పరిధిలోని సంఘాల నుంచి 200 మంది శ్రమ దినాల దీక్షలు చేపట్టారు. వారికి మాల ధారణ చేయించి దీక్షాకాలంలో పాటించాల్సిన నియమాలను ఫాదర్ జంగం విజయకుమార్ వివరించారు. అనంతరం దివ్య బలి పూజ, దివ్య సత్ప్రసాద స్వీకరణ కార్యక్రమాలు జరిపారు.

క్రైస్తవుల ఉపవాస దీక్షలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం: శ్రమ దినాలను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు మాలలు ధరించి ఉపవాస దీక్షలు చేపట్టారు. విభూది బుధవారం సందర్భంగా దీక్ష స్వీకరణ కార్యక్రమాన్ని గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, మూలపాడు విచారణలలో చర్చి ఫాదర్లు ఆంథోనీ, బి.అనిల్‌కుమార్ తదితరులు దీక్షలు ఇచ్చారు. సుమారు 130 మంది క్రైస్తవులు మాలలు స్వీకరించారు. క్రీస్తు శ్రమలకు గుర్తుగా వీరంతా 40 రోజుల పాటు కఠోర దీక్ష చేపడతారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో దివ్య బలిపూజ నిర్వహించారు.

కాకర్ల(తిరువూరురూరల్): క్రైస్తవ విశ్వాసులు దీక్షా కాలంలో దైవ చింతనలో గడపాలని తిరువూరు నియోజకవర్గ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు గంటా జయంత్‌బాబు అన్నారు. కాకర్ల సీఎస్ఐ చర్చిలో బుధవారం విబూది బుధవారం కార్యక్రమం సందర్భంగా పలువురు దీక్షలు స్వీకరించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ తాళ్ల మోషే, సంఘస్తులు పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం శాంతినగర్‌లోని ఆర్‌సీఎం విచారణ దేవాలయంలో విభూది ప్రార్థనలు బుధవారం నిర్వహించారు. మైలవరం ఆర్‌సీఎం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కె. అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ తపస్సుకాల ప్రార్థనలు గుడ్ ఫ్రైడే వరకు కొనసాగుతాయన్నారు. అనంతరం 14 స్థలాలు శిలువ మార్గాన్ని ప్రారంభించారు. 120 మంది దీక్షను స్వీకరించారు.

శ్రమ దినాలు ప్రారంభం

చాట్రాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు శ్రమల దినాలు ప్రారంభమయ్యాయి. క్రైస్తవులు బుధవారం నుంచి 40 రోజుల పాటు దీక్షలు పాటించనున్నారు. ఒక పూట ఉపవాసం, దానాలు, ప్రార్థనలు చేస్తారు. ఈ సందర్భంగా చాట్రాయి, కోటపాడు, చనుబండ గ్రామాల్లోని ఆర్‌సీఎం చర్చి ఫాదర్లు దీక్ష చేపట్టిన క్రైస్తవులకు మెడలో జపమాల వేసి దీక్షలు ప్రారంభించారు. చనుబండ ఆర్‌సీఎం చర్చి ఫాదర్ నరేష్ చర్చిలో దీక్షలను ప్రారంభించారు. చనుబండ, పోలవరం, నరసింహారావుపాలెం, సూరంపాలెం సీఎస్ఐ చర్చిల్లో ఉదయం ఉపవాస ప్రార్థనలు జరిగాయి.

- ముసునూరు: మండల వ్యాప్తంగా ఆర్‌సీఎం చర్చిల్లో, ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పెద్ద సంఖ్యలో విశ్వాసులు హాజరై విభూది బుధవారాన్ని పాటిస్తూ 40 రోజుల దీక్షలను స్వీకరించారు. ముసునూరు విచారణ పరిధిలో 45 మంది విశ్వాసులు దీక్షలు స్వీకరించారు.

వరుస చోరీలతో భయాందోళన

తిరువూరు: పట్టణంలో ఇటీవల వరుస చోరీ ఘటనలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బైపాస్‌రోడ్డు సమీపంలోని ఆర్టీసీ కాలనీలోనే 15 రోజుల్లో మూడు చోరీలు జరుగగా ఇంతవరకు నిందితుల ఆచూకీ దొరకలేదు. ఈ కాలనీలోని ముత్యాల సత్యనారాయణ కుటుంబం హైదరాబాద్ వెళ్లగా ఇంటి తాళాలు పగులగొట్టిన దుండగులు గత రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఇంటిలోని విలువైన సామగ్రి అపహరణకు గురైనట్లు సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజుపేట 1, 2 వార్డుల్లో రాత్రి వేళ గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటీవల పట్టణంలోని రద్దీ ప్రదేశాల్లో సైతం ద్విచక్ర వాహనాలు అపహరణకు గురవుతుండటంతో పోలీసులు గస్తీ పెంచి చోరీలు అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో కేబుల్ ఆపరేటర్‌కు గాయాలు

జి.కొండూరు: విద్యుత్ షాక్‌తో కేబుల్ టీవీ ఆపరేటర్‌కు గాయాలయ్యాయి. చెవుటూరు గ్రామంలో అనూప్ అనే వ్యక్తి కేబుల్ టీవీని నిర్వహిస్తున్నాడు. కేబుల్ మరమ్మతుల్లో భాగంగా గ్రామంలోని బాపూజీ కాలనీ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న విద్యుత్ స్తంభంపైకి నిచ్చెన సాయంతో ఎక్కాడు. ఈ సమయంలో కేబుల్‌ను సరి చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం విజయవాడకు తరలించారు.

సహకార శాఖ ఉద్యోగిపై ఫిర్యాదు

నూజివీడు: జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న నూజివీడు పీఏసీఎస్ సీఈఓ నీలం నాగేశ్వరరావుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ నూజివీడు పట్టణ నాయకుడు, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు ముత్యాల కామేష్ సబ్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రతులను జిల్లా సహకార అధికారి, డివిజనల్ సహకార అధికారికి పంపారు. ఉద్యోగుల క్రమశిక్షణ నిబంధనలను సైతం ఉల్లంఘించి రాజకీయ పార్టీ సభ్యత్వం తీసుకున్నందున సమగ్రంగా విచారించి అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. విధి నిర్వహణలో పూర్తి అలసత్వంగా వ్యవహరించడమే కాకుండా ఏనాడూ సమయ పాలన పాటించలేదన్నారు. ఉదయం 9.30 గంటలకే సొసైటీకి రావాల్సి ఉండగా 11 గంటల వరకు రారని, ఒక అరగంట మాత్రమే ఉండి వెళ్లిపోతారని, సాయంత్రం కూడా 3 గంటల తరువాత కార్యాలయానికి వచ్చి అరగంట ఉండి వెళ్తారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనికి రుజువులు కావాలంటే సొసైటీలో ఉన్న సీసీ కెమేరాలను పరిశీలిస్తే తెలుస్తోందని చెప్పారు. రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో ఉన్నతాధికారులకు ఇవ్వాలంటూ రైతుల వద్ద నుంచి పెద్ద ఎత్తున లంచాలు వసూలు చేస్తున్నారని, అలాగే పీఏసీఎస్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులపై అసభ్యంగా, అనుచితంగా మాట్లాడుతూ వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. వీటన్నింటిపై సమగ్రంగా విచారించి చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.

మూడు గ్రామాలకు లోఓల్టేజీ విద్యుత్ సరఫరా

- కాలిపోతున్న గృహోపకరణాలు
- మోటార్లు తిరగక ఎండిపోతున్న పంటలు
- రైతులు, గ్రామస్తుల ఆందోళన

లోపూడి (ముసునూరు): విద్యుత్ లోఓల్టేజీ సమస్యతో మూడు గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. లోపూడి, బాసవరప్పాడు, సూరేపల్లి గ్రామాల్లో గత మూడు నెలల నుంచి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా జరుగుతున్న సమయాల్లో గృహావసరాల విద్యుత్ సరఫరాలో లోపం తలెత్తి లోఓల్టేజీ ఏర్పడుతోంది. దీంతో మోటార్లు కాలిపోయి పంటలు ఎండిపోతున్నాయి. అదే సమయంలో గృహావసరాలకు ఒక సీపీ ఓల్టేజీ సరఫరా కావడంతో గృహ విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. గ్రైండర్లు, మిక్సీలు, ఫ్రిజ్‌లు, టీవీలు సైతం కాలిపోతున్నాయని చిరు వ్యాపారులు, చిన్న హోటళ్ల యజమానులు, గృహిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ట్రాన్స్‌ఫార్మర్లు, ఎడ్జ్ ఫ్యూజులు పోవడంతో మోటార్లు పనిచేయక పొలాల వద్ద పడిగాపులు పడుతున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. లోఓల్టేజీ సమస్య రోజు రోజుకు జఠిలమై చివరకు కళ్ల ముందే పంటలు ఎండి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖాధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని రైతులు వాపోతున్నారు.

విద్యుత్ ఏఈ వివరణ

మూడు గ్రామాల్లో ఏర్పడిన లో ఓల్టేజీ సమస్యపై సబ్ స్టేషన్ ఏఈ మంద రాజ్‌కుమార్ మాట్లాడుతూ సబ్ స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ ఓఎల్టీసీ స్ట్రక్ అవడంతో సమస్య ఏర్పడిందన్నారు. రెండు రోజుల కిందట బ్రేకర్ ఏర్పాటు చేసినా సమస్య పరిష్కారం కాలేదని, విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపామని చెప్పారు.

జామాయిల్ వేలంలో అవకతవకలు

జి.కొండూరు: మండల పరిధి గంగినేని జెడ్పీ హైస్కూల్ స్థలంలో కోతకు సిద్ధమైన జామాయిల్ చెట్ల వేలంలో అవకతవకలు జరిగాయని సర్పంచ్ పిల్లి రామారావు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. హైస్కూల్లో పెరిగిన జామాయిల్ చెట్లను రూ.2 లక్షల వరకు వెచ్చించి కొనే వారు సిద్ధంగా ఉన్నప్పటికీ గ్రామ ప్రథమ పౌరుడిగా ఉన్న తనకు ఒక్క మాట కూడా చెప్పకుండా అతి తక్కువ ధర రూ.35 వేలకు అధికారులు టీడీపీ నాయకుడికి కట్టబెట్టారని ఆరోపించారు. ఈ జామాయిల్‌ను రూ.2 లక్షలకు కొనేందుకు వ్యాపారులు సిద్ధంగా ఉన్నారని, జనవరి 27న స్థానిక ఎంపీడీఓకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ టీడీపీ నాయకుడికి మేలు చేసేలా అతి తక్కువ ధరకు కేటాయించడంలో అధికారుల పాత్ర ఏమిటో తేలాలన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించి మరోసారి వేలంపాట నిర్వహించాలని సర్పంచ్ కోరారు.

చెల్లని చెక్కు కేసులో జైలు

నూజివీడు: చెల్లని చెక్కు కేసులో పెదవేగి మండలం అప్పనవీడుకు చెందిన మందపాటి రమేష్‌కు ఆరు నెలల జైలు శిక్ష, రూ.6 లక్షలు జరిమానా విధిస్తూ నూజివీడు స్పెషల్ మేజిస్ట్రేట్ వేల్పుల కృష్ణమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2020లో నూజివీడుకు చెందిన వల్లభనేని బేబీ సరోజిని వద్ద మందపాటి రమేష్ రూ.4 లక్షలు నగదు అప్పుగా తీసుకున్నారు. కొంతకాలం తర్వాత బాకీ తీర్చమని అడిగితే ముద్దాయి 2022 మే 24న రూ.5 లక్షలకు చెక్కు ఇచ్చారు. ఆ చెక్కును బ్యాంకులో వేయగా రమేష్ అకౌంట్లో నగదు లేదని తిప్పి పంపారు. దీంతో బేబీ సరోజని కోర్టులో కేసు దాఖలు చేయగా విచారణ అనంతరం స్పెషల్ మేజిస్ట్రేట్ రమేష్‌కు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

నేడు మద్యం షాపులకు లాటరీ

ఇబ్రహీంపట్నం: కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన మద్యం దుకాణాలకు గురువారం లాటరీ నిర్వహిస్తామని ఎక్సైజ్ సీఐ టి.గోపాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద ఉన్న బీసీ భవన్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యవేక్షణలో లాటరీ తీస్తారని చెప్పారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు దాఖలు చేసిన వారు సబ్ క్యాస్ట్‌తో ఒరిజినల్ కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఎంట్రీకార్డు, నివాస ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటల కల్లా హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 94409 02457, 90594 68528 నంబర్లలో సంప్రదించాలన్నారు.

క్లుప్తంగా

మున్సిపాలిటీకి ఐదు రిక్షాలు వితరణ



కొండపల్లి(ఇబ్రహీంపట్నం): పారిశుద్ధ్యంలో భాగంగా చెత్తను సేకరించే రిక్షాలను పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దామెర్ల లక్ష్మీకాంతారావు వితరణ చేశారు. రూ.1.50 లక్షలు విలువ చేసే ఐదు రిక్షాలను ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తనకు బుధవారం అందించారు. ఆయన మాట్లాడుతూ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దాత దామెర్ల లక్ష్మీకాంతారావును శాలువాతో సత్కరించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకం మేలు

మైలవరం: సేంద్రియ ఎరువుల వినియోగంతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయాధికారి డీఎంఎఫ్ విజయకుమారి అన్నారు. మైలవరం మండలం వెదురుబీడెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో నేల ఆరోగ్యాన్ని పెంచవచ్చన్నారు. రసాయన పురుగు మందులు, రసాయన ఎరువుల వాడకం తగ్గించడం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలన్నారు. మొక్కజొన్న, మామిడి పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి కె. సంధ్యారాణి, ఏఎంపీఈఓ ఎం. ఉష తదితరులు పాల్గొన్నారు.

ఎల్బీఆర్‌సీఈ అధ్యాపకునికి పీహెచ్‌డీ ప్రదానం



మైలవరం: మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకుడు ఎస్. గోవింద్ పీహెచ్‌డీ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు బుధవారం తెలిపారు. అధ్యాపకుడు గోవింద్ పుదుచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఆర్. లక్ష్మి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ లభించిందని చెప్పారు. ఈ సందర్భంగా గోవింద్‌ను కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ డి. వీరయ్య, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

ట్రిపుల్ ఐటీలో ముగిసిన వర్క్‌షాప్

నూజివీడు: నూజివీడు ట్రిపుల్ ఐటీలోని శ్రీకాకుళం ఇంజినీరింగ్ క్యాంపస్‌లో సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు రెండు రోజులుగా నిర్వహించిన వర్క్‌షాపు బుధవారంతో ముగిసింది. 'స్మార్ట్ టూల్స్ అండ్ స్మార్టర్ డిజైన్స్' అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈజియోస్పేషియల్ టెక్నాలజీ, ఆధునిక సర్వేయింగ్ సాధనాలు, సివిల్ ఇంజినీరింగ్ డొమైన్‌లో ఉపయోగించే అధునాతన డిజైన్ సాఫ్ట్‌వేర్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నూజివీడు, శ్రీకాకుళం డైరెక్టర్లు ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్, ఆచార్య కేవీజీడీ బాలాజీ, సెంట్రల్ డీన్ దువ్వూరి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ స్టాండ్ నిర్మాణానికి విరాళాలు

తిరువూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇరువురు పూర్వ విద్యార్థులు బుధవారం వితరణ ఇచ్చారు. పాఠశాలలో సైకిల్ స్టాండు నిర్మాణం నిమిత్తం దారా పవన్‌కుమార్ రూ.5 వేలు, గుడిమెట్ల జగన్నాథరావు 25 సిమెంటు బస్తాలు వితరణగా ఇచ్చారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శంకరరావుకు ఈ వితరణను అందజేశారు.

ఆలయ వార్షికోత్సవం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సీతారామస్వామి ఆలయం 16వ వార్షికోత్సవం కొండపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు హోమాలు, అభిషేకాలు జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొని దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. భక్తులకు భారీ అన్నదానం చేశారు.

ఎలక్ట్రీషియన్‌పై కత్తితో దాడి

మైలవరం: మైలవరం పట్టణంలో ఎలక్ట్రికల్ వర్క్స్ చేసుకునే మైనారిటీ నాయకుడు షేక్ బాజీపై స్థానిక టౌన్ సెంటర్‌కు చెందిన షేక్ అఫ్రీద్ పది మంది స్నేహితులతో కలిసి మంగళవారం అర్ధ రాత్రి దారి కాచి కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో షేక్ బాజీ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

మరమ్మతుల పేరుతో మూత!

- సబ్ జైలు పునః ప్రారంభానికి మీనమేషాలు
- రిమాండ్ ఖైదీల తరలింపులో ఇబ్బందులు
- 15 ఏళ్ల కిందట మరమ్మతుల పేరుతో మూసివేత
- పలుమార్లు విజ్ఞప్తి చేసిన బార్ అసోసియేషన్ సభ్యులు



మూసివేసిన తిరువూరు సబ్‌జైలు

తిరువూరు: బ్రిటిష్ కాలంలో ఏర్పాటు చేసిన తిరువూరు సబ్ జైలును 15 సంవత్సరాల కిందట మరమ్మతు పనుల నిమిత్తం మూసివేసిన జైళ్ల శాఖ అధికారులు నేటికీ తిరిగి తెరవకపోవడంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తిరువూరు రెవెన్యూ డివిజన్‌లోని మైలవరం, తిరువూరు కోర్టుల పరిధిలో వేలాది క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉండగా, పోలీసు, ఎక్సైజ్ కేసుల్లో నిందితులను రిమాండ్‌కు పంపేందుకు తిరువూరు సబ్ జైలు లేక ఏలూరు జిల్లా నూజివీడు పంపాల్సి వస్తోంది. 50 కిలోమీటర్ల దూరంలోని నూజివీడు సబ్ జైలు నుంచి ట్రయల్ నిమిత్తం రిమాండ్ ఖైదీలను తీసుకురావడానికి పోలీసు ఎస్కార్ట్ ప్రతి ఖైదీకి ఇద్దరు అవసరమవుతున్నారు.

2012లో మూసివేత

తిరువూరులో 80 సంవత్సరాలుగా ఉన్న సబ్ జైలును మరమ్మతు పనుల నిమిత్తం 2012లో మూసివేసిన అధికారులు ఇంతవరకు ఆ పనులను చేపట్టలేదు. గతంలో ఈ సబ్ జైలులో 30 మందికి పైగా రిమాండ్ ఖైదీలుండేవారు. ప్రస్తుతం నూజివీడు సబ్ జైలులో ఖాళీ లేకపోతే ఏలూరు, రాజమండ్రి తరలించాల్సి వస్తోంది. గతంలో రూ.50 లక్షలు మరమ్మతు పనులకు మంజూరైనప్పటికీ సకాలంలో పనులు చేపట్టకపోవడంతో నిధులు వెనక్కు మళ్లాయి. ఇటీవల జైళ్ల శాఖ ఉన్నతాధికారులు ఈ సబ్ జైలును పునఃప్రారంభించేందుకు పరిశీలన చేసి వెళ్లినా ఇంతవరకు తగిన ఆదేశాలు జారీ చేయలేదు.

బార్ అసోసియేషన్ ప్రతిపాదనలు

తిరువూరులో సబ్ జైలు తిరిగి తెరవాలని బార్ అసోసియేషన్ సభ్యులు పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సబ్ జైలు పునః ప్రారంభించాల్సి ఉందని జైళ్ల శాఖ చెబుతోంది. ఈ సబ్ జైలు తిరిగి తెరిస్తే మైలవరం, తిరువూరు కోర్టుల పరిధిలో ట్రయల్ కేసుల విచారణ ఖైదీలను తరలించేందుకు ఇబ్బందులు తప్పుతాయని చెబుతున్నారు.

సబ్ జైలు ఎంతో అవసరం



దీర్ఘకాలంగా కొనసాగుతున్న తిరువూరు సబ్ జైలును అర్ధంతరంగా మూసివేసిన అధికారులు తిరిగి తెరవడంలో ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నారు. సబ్ జైలుకు మరమ్మతులు జరిపించకపోగా 15 ఏళ్లుగా కక్షిదారులను ఇబ్బంది పెడుతున్నారు. పలుమార్లు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు.

– రేగళ్ల మోహనరెడ్డి, తిరువూరు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు

వెంటనే తెరవాలి



తిరువూరు సబ్ జైలుకు అవసరమైన మరమ్మతులు నిర్వహించి వెంటనే తిరిగి తెరవాలి. రిమాండ్ ఖైదీలను తరలించేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని జైళ్ల శాఖ తగు చర్యలు చేపట్టాలి.

– వాకదాని లక్ష్మీనారాయణ, తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు

అపార్ట్‌మెంట్లకు సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి

ఏడీసీపీ రామకృష్ణ



అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లడుతున్న ఏడీసీపీ రామకృష్ణ

ఇబ్రహీంపట్నం: వేసవిలో దొంగల ముఠా హడావుడి ప్రారంభంకానున్న నేపథ్యంలో అపార్ట్‌మెంట్ వాసులు తప్పనిసరిగా సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని ఏడీసీపీ జి.రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ముత్తవరపు కల్యాణ మండపంలో సురక్ష కార్యక్రమంలో భాగంగా అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులకు చోరీల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో దొంగలు అపార్ట్‌మెంట్లను టార్గెట్ చేస్తున్నారని చెప్పారు. అడ్డొస్తే హత్యలు చేయడానికి కూడా వెనకాడటం లేదన్నారు. చోరీల నియంత్రణలో సీసీ కెమేరాల పాత్ర ప్రధానమైందని చెప్పారు. కొత్తగా సంచరించే వ్యక్తులను గుర్తించి పోలీస్ స్టేషన్, 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంతకు ముందు నిమ్రా కళాశాలలో హెల్మెట్ వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గారావు, సీఐ చంద్రశేఖర్, ఎస్ఐలు విజయలక్ష్మి, లక్ష్మణరావు, ఫణీంద్ర, విద్యార్థులు, అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

జి.కొండూరు: ఉరేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. జి.కొండూరుకు చెందిన బండి లక్ష్మీ ప్రసన్న (28)కి హైదరాబాద్‌కు చెందిన బండి నర్సింహారావుకి పదేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లక్ష్మీ ప్రసన్న భర్త ఆరు నెలల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ క్రమంలో తన ఇద్దరు పిల్లలతో వచ్చి జి.కొండూరులో తల్లి, తమ్ముడుతో కలిసి ఉంటోంది. భర్త చనిపోయినప్పటి నుంచి మానసిక క్షోభకు గురవుతున్న లక్ష్మీప్రసన్న బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతురాలి తమ్ముడు లింగాల సాయికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలి

నూజివీడు: జనాభాలో 13 శాతం ఉన్న సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి నిధులను కేటాయించాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నూజివీడు ప్రధాన కార్యదర్శి బందారు సత్యనారాయణ డిమాండ్ చేశారు. నూజివీడులోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సంఘ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో వయో వృద్ధుల సంక్షేమానికి కేటాయించే మొత్తం నామమాత్రంగా ఉంటోందన్నారు.విశ్రాంత ఉద్యోగులు ట్రెజరీలో తమ లైఫ్ సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలన్నారు. లేకుంటే మార్చి నెల పింఛన్ నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. సమావేశంలో రిటైర్డ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చిలకమర్తి విశ్వనాథంను సన్మానించారు. అధ్యక్షుడు బీఎం సింగ్, పలగాని పిచ్చియ్య, నాయకులు పాల్గొన్నారు.

కంకర రోడ్డుతో ప్రజల ఇబ్బందులు



ఆగిరిపల్లి నుంచి తోటపల్లి వరకు అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు పనులు

ఆగిరిపల్లి: రోడ్డు మరమ్మతు పనులు ఆలస్యం కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆగిరిపల్లిలోని గన్నవరం రోడ్డు నుంచి తోటపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు రూ.70 లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఇంతలో ఎలక్షన్ కోడ్ రావడంతో పనులు ప్రారంభం కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అధికారులు ఆగిరిపల్లి హైస్కూల్ రోడ్డు నుంచి తోటపల్లి వరకు పాత రోడ్డును తొలగించి కంకర పోసి వదిలేశారు. రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభమై 9 నెలలు గడిచినా ఇప్పటివరకు పూర్తి కాలేదు. దీంతో కంకర రోడ్డుపై దుమ్ము, ధూళి వస్తుండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లల్లోకి దుమ్ము వచ్చి ఆహార పదార్థాలపై పడుతుండటంతో వాటిని తినలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ శాఖాధికారులు స్పందించి రోడ్డు పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

నూజివీడు: మహిళా చట్టాలు, బ్యాల వివాహాల నిరోధక చట్టం తదితర వాటిపై బాలికలు విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గొల్లపల్లి హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రమాదేవి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, 18 ఏళ్లు నిండకుండా వివాహాలు చేసుకోవద్దన్నారు. హక్కులు, చట్టాలు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి ఉండాలని చెప్పారు. హైస్కూల్ హెచ్‌ఎం పొట్లూరి రాధికారాణి, పీడీ పి. రవీంద్ర, అంగన్‌వాడీ వర్కర్లు రోజా, శాంతకుమారి, జయమణి, కుసుమకుమారి, వెంకట దుర్గ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

తిరువూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరువూరు పోలీసులు బుధవారం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. స్థానిక చైతన్య స్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి యశస్విని, ద్వితీయ బహుమతి శర్విత, తృతీయ బహుమతి సనలకు ఎస్ఐ సత్యనారాయణ అందజేశారు. ఏఎస్ఐ లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

చాట్రాయి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చాట్రాయి జెడ్పీ హైస్కూల్లో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర, హక్కులు, ప్రాణరక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎస్ఐ గజపతిరావు పాల్గొన్నారు.

దీక్షాపరులు దైవ ధ్యానంతో గడపాలి

రెవరెండ్ ఫాదర్ విజయకుమార్



తిరువూరు ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు



ఇబ్రహీంపట్నంలో దీక్షలు స్వీకరించిన వారితో ఫాదర్ అనిల్‌కుమార్



మైలవరం ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఫాదర్ రెవరెండ్ అనిల్ ఫ్రాన్సిస్

తిరువూరు: శ్రమ దినాల్లో దీక్షలు చేపట్టిన క్రైస్తవ విశ్వాసులు దైవ ధ్యానంతో గడపాలని తిరువూరు సహాయ మాత విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ జంగం విజయకుమార్ అన్నారు. స్థానిక ఆర్‌సీఎం చర్చిలో భస్మ బుధవారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 40 రోజుల పవిత్ర దినాల్లో క్రైస్తవ విశ్వాసులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఉపవాసాలు ఆచరించాలని సూచించారు. ప్రతి శుక్రవారం చర్చిలో జరిగే శిలువ మార్గం, ఆరాధన, దివ్యబలి పూజల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆత్మీయ జీవితాన్ని బలపరచుకోవాలన్నారు. తిరువూరు విచారణ పరిధిలోని సంఘాల నుంచి 200 మంది శ్రమ దినాల దీక్షలు చేపట్టారు. వారికి మాల ధారణ చేయించి దీక్షాకాలంలో పాటించాల్సిన నియమాలను ఫాదర్ జంగం విజయకుమార్ వివరించారు. అనంతరం దివ్య బలి పూజ, దివ్య సత్ప్రసాద స్వీకరణ కార్యక్రమాలు జరిపారు.

క్రైస్తవుల ఉపవాస దీక్షలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం: శ్రమ దినాలను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో క్రైస్తవులు మాలలు ధరించి ఉపవాస దీక్షలు చేపట్టారు. విభూది బుధవారం సందర్భంగా దీక్ష స్వీకరణ కార్యక్రమాన్ని గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, మూలపాడు విచారణలలో చర్చి ఫాదర్లు ఆంథోనీ, బి.అనిల్‌కుమార్ తదితరులు దీక్షలు ఇచ్చారు. సుమారు 130 మంది క్రైస్తవులు మాలలు స్వీకరించారు. క్రీస్తు శ్రమలకు గుర్తుగా వీరంతా 40 రోజుల పాటు కఠోర దీక్ష చేపడతారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లో దివ్య బలిపూజ నిర్వహించారు.

కాకర్ల(తిరువూరురూరల్): క్రైస్తవ విశ్వాసులు దీక్షా కాలంలో దైవ చింతనలో గడపాలని తిరువూరు నియోజకవర్గ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు గంటా జయంత్‌బాబు అన్నారు. కాకర్ల సీఎస్ఐ చర్చిలో బుధవారం విబూది బుధవారం కార్యక్రమం సందర్భంగా పలువురు దీక్షలు స్వీకరించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ తాళ్ల మోషే, సంఘస్తులు పాల్గొన్నారు.

మైలవరం: మైలవరం శాంతినగర్‌లోని ఆర్‌సీఎం విచారణ దేవాలయంలో విభూది ప్రార్థనలు బుధవారం నిర్వహించారు. మైలవరం ఆర్‌సీఎం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కె. అనిల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ తపస్సుకాల ప్రార్థనలు గుడ్ ఫ్రైడే వరకు కొనసాగుతాయన్నారు. అనంతరం 14 స్థలాలు శిలువ మార్గాన్ని ప్రారంభించారు. 120 మంది దీక్షను స్వీకరించారు.

శ్రమ దినాలు ప్రారంభం

చాట్రాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు శ్రమల దినాలు ప్రారంభమయ్యాయి. క్రైస్తవులు బుధవారం నుంచి 40 రోజుల పాటు దీక్షలు పాటించనున్నారు. ఒక పూట ఉపవాసం, దానాలు, ప్రార్థనలు చేస్తారు. ఈ సందర్భంగా చాట్రాయి, కోటపాడు, చనుబండ గ్రామాల్లోని ఆర్‌సీఎం చర్చి ఫాదర్లు దీక్ష చేపట్టిన క్రైస్తవులకు మెడలో జపమాల వేసి దీక్షలు ప్రారంభించారు. చనుబండ ఆర్‌సీఎం చర్చి ఫాదర్ నరేష్ చర్చిలో దీక్షలను ప్రారంభించారు. చనుబండ, పోలవరం, నరసింహారావుపాలెం, సూరంపాలెం సీఎస్ఐ చర్చిల్లో ఉదయం ఉపవాస ప్రార్థనలు జరిగాయి.

- ముసునూరు: మండల వ్యాప్తంగా ఆర్‌సీఎం చర్చిల్లో, ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పెద్ద సంఖ్యలో విశ్వాసులు హాజరై విభూది బుధవారాన్ని పాటిస్తూ 40 రోజుల దీక్షలను స్వీకరించారు. ముసునూరు విచారణ పరిధిలో 45 మంది విశ్వాసులు దీక్షలు స్వీకరించారు.

వరుస చోరీలతో భయాందోళన

తిరువూరు: పట్టణంలో ఇటీవల వరుస చోరీ ఘటనలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బైపాస్‌రోడ్డు సమీపంలోని ఆర్టీసీ కాలనీలోనే 15 రోజుల్లో మూడు చోరీలు జరుగగా ఇంతవరకు నిందితుల ఆచూకీ దొరకలేదు. ఈ కాలనీలోని ముత్యాల సత్యనారాయణ కుటుంబం హైదరాబాద్ వెళ్లగా ఇంటి తాళాలు పగులగొట్టిన దుండగులు గత రాత్రి చోరీకి పాల్పడ్డారు. ఇంటిలోని విలువైన సామగ్రి అపహరణకు గురైనట్లు సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజుపేట 1, 2 వార్డుల్లో రాత్రి వేళ గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇటీవల పట్టణంలోని రద్దీ ప్రదేశాల్లో సైతం ద్విచక్ర వాహనాలు అపహరణకు గురవుతుండటంతో పోలీసులు గస్తీ పెంచి చోరీలు అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నేడు ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా

మైలవరం: ఆశ వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని,కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ని ఆశ వర్కర్స్‌గా మార్చాలని తదితర సమస్యలు పరిష్కారం కోరుతూ గురువారం నిర్వహించనున్న రాష్ట్ర ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ సుధాకర్ పిలుపునిచ్చారు. మైలవరం, రెడ్డిగూడెం గ్రామాలలో ఆశ వర్కర్స్‌తో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సెలవులు, క్యాజువల్ లీవ్స్, వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్, రికార్డ్స్, వయోపరిమితి 62 సంవత్సరాలు పెంపు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇతర సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో గురువారం జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో కేబుల్ ఆపరేటర్‌కు గాయాలు

జి.కొండూరు: విద్యుత్ షాక్‌తో కేబుల్ టీవీ ఆపరేటర్‌కు గాయాలయ్యాయి. చెవుటూరు గ్రామంలో అనూప్ అనే వ్యక్తి కేబుల్ టీవీని నిర్వహిస్తున్నాడు. కేబుల్ మరమ్మతుల్లో భాగంగా గ్రామంలోని బాపూజీ కాలనీ సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న విద్యుత్ స్తంభంపైకి నిచ్చెన సాయంతో ఎక్కాడు. ఈ సమయంలో కేబుల్‌ను సరి చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం విజయవాడకు తరలించారు.

నేడు మద్యం షాపులకు లాటరీ

ఇబ్రహీంపట్నం: కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన మద్యం దుకాణాలకు గురువారం లాటరీ నిర్వహిస్తామని ఎక్సైజ్ సీఐ టి.గోపాలకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గొల్లపూడి మైలురాయి సెంటర్ వద్ద ఉన్న బీసీ భవన్‌లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పర్యవేక్షణలో లాటరీ తీస్తారని చెప్పారు. మద్యం దుకాణాలకు దరఖాస్తు దాఖలు చేసిన వారు సబ్ క్యాస్ట్‌తో ఒరిజినల్ కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఎంట్రీకార్డు, నివాస ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటల కల్లా హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 94409 02457, 90594 68528 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జామాయిల్ వేలంలో అవకతవకలు

సర్పంచ్ పిల్లి రామారావు ఆరోపణ

జి.కొండూరు: మండల పరిధి గంగినేని జెడ్పీ హైస్కూల్ స్థలంలో కోతకు సిద్ధమైన జామాయిల్ చెట్ల వేలంలో అవకతవకలు జరిగాయని సర్పంచ్ పిల్లి రామారావు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. హైస్కూల్లో పెరిగిన జామాయిల్ చెట్లను రూ.2 లక్షల వరకు వెచ్చించి కొనే వారు సిద్ధంగా ఉన్నప్పటికీ గ్రామ ప్రథమ పౌరుడిగా ఉన్న తనకు ఒక్క మాట కూడా చెప్పకుండా అతి తక్కువ ధర రూ.35 వేలకు అధికారులు టీడీపీ నాయకుడికి కట్టబెట్టారని ఆరోపించారు. ఈ జామాయిల్‌ను రూ.2 లక్షలకు కొనేందుకు వ్యాపారులు సిద్ధంగా ఉన్నారని, జనవరి 27న స్థానిక ఎంపీడీఓకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ టీడీపీ నాయకుడికి మేలు చేసేలా అతి తక్కువ ధరకు కేటాయించడంలో అధికారుల పాత్ర ఏమిటో తేలాలన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించి మరోసారి వేలంపాట నిర్వహించాలని సర్పంచ్ కోరారు.

22 లోగా అభ్యంతరాలు తెలపాలి

తిరువూరు: ఈ–క్రాప్‌లో నమోదైన రైతుల వివరాలు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, వీటిలో ఏవైనా అభ్యంతరాలుంటే ఈ నెల 22వ తేదీ లోగా తెలియజేయాలని తిరువూరు వ్యవసాయాధికారి పద్మ అన్నారు. పాత తిరువూరు, నడిం తిరువూరు రైతు సేవా కేంద్రాల్లో రైతుల ఈక్రాప్ జాబితాలను ప్రదర్శించారు. ఈ–క్రాప్‌లో నమోదైన రైతులకే ప్రభుత్వపరమైన ప్రయోజనాలు అందుతాయని ఆమె వివరించారు.

ఈ-పంట రైతుల ముసాయిదా జాబితా విడుదల

తిరువూరురూరల్: చిట్టేలలో బుధవారం ఈ–పంటలో నమోదైన రైతుల ముసాయిదా జాబితాను వ్యవసాయ శాఖ విడుదల చేసింది. గ్రామ రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించిన జాబితాలో రైతుల పేరు, పంట రకం, పంట పేరు, విత్తిన తేదీ, నీటి వసతి తదితర వివరాలను ప్రదర్శించామని ఏడీఏ కెనడీ తెలిపారు. ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 22వ తేదీ లోగా తెలియజేయవచ్చన్నారు.

సీసీ కెమేరాలు అందజేత

మైలవరం: బాలకోటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఏసీపీ వై. ప్రసాదరావుకు బుధవారం రూ. 3.50 లక్షల విలువైన సీసీ కెమేరాలను అందజేశారు. వెల్వడం గ్రామంలో వీటిని అమర్చాలని కోరారు. కార్యక్రమంలో మైలవరం సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ సుధాకర్, వెల్వడం గ్రామ ప్రముఖులు, ప్రవాసాంధ్రులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి,శీలం రవీంద్రరెడ్డి, యరమల రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.